అంబేద్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాతగా యావన్మంది ప్రజల ఆదరాభిమానాలు అందుకున్న మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ఆదివారం ఆయన జయంతిని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలంతా వేడుకగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీల ఆధ్వర్యంలో, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి, అందించిన సేవలను స్మరించుకుని ఘనంగా నివాళులర్పించారు.

– నమస్తే, నెట్‌వర్క్


మధిర: నివాళి అర్పిస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

మామిళ్లగూడెం : నివాళి అర్పిస్తున్న పోలీస్ కమిషనర్ సునీల్‌దత్


ఖమ్మం : నివాళులు అర్పిస్తున్న గుండాల కృష్ణ

నివాళి అర్పిస్తున్న టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ

మధిర రూరల్: నివాళి అర్పిస్తున్న న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి

సత్తుపల్లి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

పెనుబల్లి: నివాళులర్పిస్తున్న అంబేద్కర్ యూత్ సభ్యులు

ఎర్రుపాలెం: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోనకల్లు: నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మం : ఇంపాక్ట్ ఆధ్వర్యంలో...

కూసుమంచి: పాలేరులో బైక్ ర్యాలీ

ఖమ్మం రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు

సత్తుపల్లి: నివాళులర్పిస్తున్న బెటాలియన్ కమాండెంట్ జమీల్‌పాషా

టీజీవో ఆధ్వర్యంలో..

నామా, వద్దిరాజుకు సన్మానం


నామాను, వద్దిరాజును సన్మానిస్తున్న ఆర్యవైశ్య కమిటీ సభ్యులు

మధిర, ఏప్రిల్ 14: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మధిర పట్టణ, రూరల్ ఆర్యవైశ్య సంఘాల చైర్మన్లు చారుగుండ్ల లక్ష్మీనరసింహమూర్తి, వనమా కిరణ్‌కుమార్, సభ్యులు ఆదివారం మధిరలో సన్మానించారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, పార్టీ నాయకుడు కొండబాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాకర్లను కలిసిన నామా..

బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ఖమ్మం వెలుగుమట్ల, తెలంగాణ పార్క్‌ను సందర్శించి వాకర్లను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

సండ్ర పరామర్శ

సత్తుపల్లి: నివాళి అర్పిస్తున్న సండ్ర

సత్తుపల్లి / పెనుబల్లి / వేంసూరు, ఏప్రిల్ 14: సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల్లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఇటీవల మృతిచెందిన వారి కుటుంబీకులను పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కనగాల వెంకట్రావు, కోటగిరి సుధాకర్‌బాబు, కొత్తగుండ్ల అప్పారావు, తేళ్లూరి నాగేశ్వరరావు, బొర్రా కోటిస్వామి, చీపు వెంకటేశ్వర్లు, యాగంటి శ్రీనివాసరావు, ఖాసీం, దుగ్గిరాల భరత్‌బాబు, ధరావత్ మంగయ్య, వెంకటేశ్వరరావు, ఆనందరావు, మహేష్ తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుల ఎన్నిక

మధిర, ఏప్రిల్ 14: ఆర్య వైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులుగా చారుగుండ్ల లక్ష్మీనరసింహమూర్తి, వనమా కిరణ్‌కుమార్‌ను మధిరలో ఆదివారం జరిగిన సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. వీరిని సభ్యులు సన్మానించారు. దాచేపల్లి ముత్యాలు, పల్లపోతు ప్రసాదరావు, గొండెల ముత్తయ్య, మిరియాల వెంకటరమణగుప్త, చేడే రామకోటేశ్వరరావు, నాలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లు, లాడ్జీల తనిఖీ

మధిర, ఏప్రిల్ 14: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మధిరలోని హోటళ్లు, లాడ్జీలను పట్టణ ఎస్సై సంధ్య ఆదివారం తనిఖీ చేశారు. అనుమానితులను, సరైన పత్రాలు లేని వారిని గుర్తించేందుకే ఈ తనిఖీలు చేపట్టినట్టు నిర్వాహకులతో చెప్పారు. హోటళ్లు, లాడ్జీల్లో గదుల కోసం వచ్చే వారి నుంచి ఆధార్ కార్డు తీసుకోవాలని, వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మైనర్లకు గదులు ఇవ్వరాదని చెప్పారు. నిబంధనలు పాటించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వాల్ పోస్టర్‌ను ఎంఈవో

మధిర, ఏప్రిల్ 14: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న వాల్ పోస్టర్‌ను ఎంఈవో వై.ప్రభాకర్ ఆదివారం స్థానిక ఫైర్ స్టేషన్ వద్ద ఆవిష్కరించారు. ఇన్‌చార్జ్ ఫైర్ ఆఫీసర్ బండారు రాంబాబు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదం జరిగితే 101, 08749-274301, 8712699284 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

తాగునీటి ఎద్దడి నివారణకు కట్టుదిట్ట చర్యలు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 14: గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి నివారణకు కట్టుదిట్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఆదివారం ఎస్ఈ సదాశివ, డీఈ మురళీకృష్ణతో కలిసి మండలంలోని తిప్పారెడ్డిగూడెం, అజ్మీరతండా, రాకాశితండాలో పర్యటించారు. మంచి నీటి సరఫరాను పరిశీలించారు. నీటి ఎద్దడి వివరాలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం పాలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వ ఉన్నందున గ్రామాల్లో తాగు నీటి ఇబ్బందులు ఉండవని అన్నారు. బోర్లు, బావులకు మరమ్మతులు చేయిస్తామన్నారు. రాకాశితండాలో దెబ్బతిన్న పైపులైన్‌కు వెంటనే మరమ్మతు చేసి, నీటి సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. అజ్మీరతండాలో సంప్ వెంటనే నిర్మించాలన్నారు. డీఈలు ఓంప్రకాష్, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీకృష్ణ మందిరానికి తలుపులు అందజేత

సత్తుపల్లి, ఏప్రిల్ 14: సత్తుపల్లి జవహర్ నగర్‌లోని శ్రీకృష్ణ మందిరానికి రూ.1.16లక్షల విలువైన ముఖద్వారం తలుపులను స్థానికురాలైన వ్యాసబట్టు శ్రీవాణి ఆదివారం అందజేశారు. ఆమెను ఆలయ కమిటీ బాధ్యులు అభినందించారు.

వీవీసీ ట్రస్ట్ సేవలు అభినందనీయం

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వైకుంఠరథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం/రఘునాథపాలెం, ఏప్రిల్ 14 : నగరంలోని వీవీసీ గార్డెన్స్‌లో వెంకటరమణ ఆటోమొబైల్స్ ఫౌండర్ వంకాయాల పాటి వీరయ్య చౌదరి 25వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... వీరయ్య చౌదరి మొదటి నుంచి కాంగ్రెస్ వాది అని, అపరమేధావి అని కొనియాడారు. ఆయన స్థాపించిన వీవీసీ సంస్థలు తెలంగాణ వ్యాప్తంగా ఉన్నాయని, సంస్థలని వీవీసీ రాజా మరింత విస్తరించి ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఏ చిన్న అవసరం వచ్చినా మేము ఉన్నాం అంటూ రాజా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉచిత మంచి నీరు ట్యాంకర్లు పంపిణీకి శ్రీకారం చుట్టడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా నాగులవంచ గ్రామ పంచాయతీకి ఉచితంగా వైకుంఠరథం, ఫ్రీజర్ బాక్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఖమ్మం మున్సిపాలిటీ, కొత్తగూడెం మున్సిపాలిటీకి వైకుంఠ రథాలను అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నివాళి అర్పించిన మంత్రి పొంగులేటి

చింతకాని, ఏప్రిల్ 14: మండలంలో వందనం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు(65) మృతిచెందారు. మృతదేహాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సందర్శించి, పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబీకులను ఓదార్చారు. ఆయన వెంట నాయకులు పెంట్యాల పుల్లయ్య, గురజాల హనుమంతరావు, కిలారు మనోహర్‌బాబు, అంకిరెడ్డి రాఘవరెడ్డి, మంకెన రమేష్, బోడ్డు వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు.

ఎన్నికల సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ వీపీ గౌతమ్

ఎన్నికల సహాయ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ గౌతమ్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 14: సాధారణ లోకసభ ఎన్నికలు-2024 సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ నూతన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన లోకసభ ఎన్నికల సహాయక కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లోకసభ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల సహాయార్థం సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో ఎన్నికల సంఘం నుంచి పంపబడిన నామినేషన్ పత్రాలు అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్లు, వారికి నామినేషన్ పట్ల సందేహాలు ఉంటే నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. పోటీ అభ్యర్థులు, ప్రపోజర్ల ఓటు ఉన్నది, ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్లు తెలుపుటకు ఏర్పాట్లు చేసినట్లు, నామినేషన్‌తో జతపరచు పత్రాల పట్ల అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ స్థలాలకు వేసిన కంచెను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థల పరిశీలన

మామిళ్లగూడెం, ఏప్రిల్ 14: ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని కలెక్టర్ గౌతమ్ ఆదివారం పరిశీలించారు. సుమారు 40 ఎకరాల్లో బల్లెపల్లి, రఘునాథపాలెం గ్రామాల్లో వైద్య కళాశాల నిర్మించనున్న స్థలాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలన్నారు. నిర్మాణ ప్లాన్‌లో కళాశాల భవనాలు, విద్యార్థుల హాస్టల్ భవనాలు, అధ్యాపకుల క్వార్టర్స్‌లను పరిశీలించారు. హైవేకు కళాశాల ప్రధాన భవనం పేసింగ్ ఉండి, విజిబుల్‌గా ఉండాలని తెలిపారు. స్థలమంతా కలియతిరిగి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి..

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్, ఖమ్మం అర్బన్ పరిధిలోని ఖానాపూర్ సర్వే నెంబర్ 37లో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ చర్యలను తనిఖీ చేశారు. స్థలాలకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్, సీసీ కెమెరాలు పరిశీలించారు. విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు కాకుండా చూడాలన్నారు. ఫెన్సింగ్ చేసి, రక్షణ చేసిన స్థలాల్లో స్థానిక పిల్లలు, యువతకు క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గుర్తించిన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర చర్యలు వెంటనే చేపట్టి, నిఘా పెట్టాలన్నారు.

కుటుంబాన్ని బహిష్కరించిన కుల పెద్దలపై కేసు

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 14: ఓ కుటుంబాన్ని కులం నుంచి బహిష్కరించిన కేసులో ఆ కుల పెద్దలు ఆరుగురిపై కేసు నమోదైంది. రూరల్ ఎస్సై రామారావు తెలిపిన వివరాలు.. మండలంలోని నాయుడుపేట గ్రామానికి చెందిన చెరుకూరి ఉమేష్ కుటుంబాన్ని నాలుగు రోజుల కిందట అదే గ్రామంలోని కుల పెద్దలు కులం నుంచి బహిష్కరించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ కుల పెద్దలకు, బాధిత కుటుంబానికి కౌన్సిలింగ్ ఇచ్చారు. చెరుకూరి ఉమేష్ భార్య మరియమ్మ ఆదివారం చర్చికి వెళుతూ, ఇంటి పక్కనున్న వారిని పిలిచింది. ''మీతో ఎవరూ తిరగవద్దని, మాట్లాడవద్దని కుల పెద్దలు కట్టడి చేశారు'' అని వారు బదులిచ్చారు. దీనిని తట్టుకోలేని మరియమ్మ ఇంట్లోకెళ్లి ఎలుకల మందు తాగింది. ఆమెను కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తన భార్య ఎలుకల మందు తాగడానికి కారకులైన కుల పెద్దలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఉమేష్ ఫిర్యాదు చేశారు. కుల పెద్దలైన చప్పిడి రాధాకృష్ణ, చప్పిడి అబ్రహాం, చప్పిడి వెంకటేశ్వర్లు, చెరుకూరి సురేష్, చెరుకూరి ఇజ్రాయిల్, చెరుకూరి రాయల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ జరుపుతున్నారు.

ఎమ్మెల్యే రాగమయి పర్యటన

వేంసూరు, ఏప్రిల్ 14: మండలంలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పర్యటించారు. కుంచపర్తి గ్రామంలోని శ్రీలక్ష్మీమారెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు చేశారు. వేంసూరులో బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా పిల్లలకు రక్తదాన శిబిరం

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 14: తలసేమియా బాధిత పిల్లల కోసం మండలంలోని ఏదులాపురం ఎస్సీ కాలనీలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని మాజీ సర్పంచ్ చెరుకుపల్లి బాస్కర్, అంబేద్కర్ యూత్ సంయుక్తంగా నిర్వహించాయి. నిర్వాహకులు పొన్నెకంటి రామకృష్ణ, టేకుమట్ల కోటయ్య, వేల్పుల బ్రహ్మం, మేళ్లచెరువు బ్రహ్మం, చక్రవర్తి, గోపి తదితరులు పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగుల తయారీపై శిక్షణ

పెనుబల్లి, ఏప్రిల్ 14: మండలంలోని అడవిమల్లెల రైతు వేదికలో జ్యూట్ బ్యాగుల తయారీపై శిక్షణ ఆదివారం ముగిసింది. 35 మంది యువతీయువకులు శిక్షణ పొందారు. వీరికి ఖమ్మంలోని ఎస్‌బీఐ రూరల్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ శిక్షణ ఇచ్చింది. శిక్షణ పొందిన వారికి వరంగల్ క్రాస్ రోడ్డులోని తరుణి హట్‌లోని కార్యాలయంలో సోమవారం సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు ఇన్‌స్టిట్యూట్ బాధ్యులు తెలిపారు.

యువకుడు దుర్మరణం

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 14: స్థానిక కిట్టు హోటల్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు,, ఖమ్మం దానవాయిగూడేనికి చెందిన గుగులోత్ తరుణ్(20), ఆదివారం తెల్లవారుజామున తొర్రూరు నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. తిరుమలాయపాలెంలోని కిట్టు హోటల్ సమీపంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టుకు ఢీకొంది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతడు ఖమ్మంలో డీ-ఫార్మసీ చదువుతున్నాడు. అతడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదైంది.

కబడ్డీ పోటీలు ప్రారంభం

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 14: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని జీళ్ల చెరువులో ఆదివారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. వీటిని పీఏస్ఆర్ యూత్ కమిటీ నిర్వహిస్తున్నది. సత్యనారాయణ, రవికుమార్, పుల్లయ్య, లెనిన్, నాగేశ్వరావు, శ్రీను, రాంగోపాల్, ఉపేందర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కూసుమంచి (నేలకొండపల్లి), ఏప్రిల్ 14: నేలకొండపల్లిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటి నిర్వహించింది. వైద్యులు కొల్లు అనుదీప్, మాక్సివిజన్ శరత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏటుకూరి రామారావు, బండి పుష్పలత, తానీషా, నాగేశ్వరావు, వసుంధర, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

బాల వికాస్ కేంద్రాల సందర్శన

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 14 : నగరంలోని బాల వికాస్ కేంద్రాలను జిల్లా బాల వికాస్ కోఆర్డినేటర్ తనూజ, ఈహెచ్‌వీ కోఆర్డినేటర్ అచ్యుత్ ఆదివారం సందర్శించారు. సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను పరిశీలించారు. మే 1వ తేదీ నుంచి మే 6వ తేదీ వరకు వైరాలోని వేద పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాన్ని ఆయా కేంద్రాలలో వివరించారు.

హోటళ్లు, లాడ్జీల్లో పోలీసుల తనిఖీలు

తనిఖీలు చేస్తున్న పోలీసులు

మామిళ్లగూడెం, ఏప్రిల్ 14 : పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నగరంలోని హోటల్స్, లాడ్జీల్లో తనిఖీలు చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం తెలిపారు. ఎన్నికల ముందు తీసుకునే చర్యల్లో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని శనివారం రాత్రి అన్ని హోటల్స్, లాడ్జీల్లో అనుమానిత వ్యక్తులు, సరైన పత్రాలు లేకుండా బస చేసే వారిని గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. నిర్వాహకులు బస చేసే వ్యక్తుల ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిసెప్షన్, వెలుపలి ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మైనర్లకు గదులు ఇవ్వకూడదన్నారు. నిబంధనలు పాటించని వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

CHANGE OF NAME
★I, KONDISETTI VENKAT RAMA BRAHMAIAH R/o. 9-1-21, Market Center, Kunavaram Rd, Bhadrachalam Bhadradri Kothagudem, TS Changed my name as KONDISETTI VENKATA RAMA BRAHMAIAH
KMM -NT-339456

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

PASSPORT LOST
I, KOYA BHARAT KUMAR, S/o. KOYA RAMESH, R/o. H.No. 1-37/1, Pammi village, Mudigonda Mandal, Khammam Dist, that while I went to Xerox Shop opposite to Mamata Medical College, on 03.04.2024, lost my Passport (No: F9567000) Those who found it please inform to below numbers.
Cell : 8978099956

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616